# నిస్సీ జయధ్వజము

విడి పత్రిక రూ 8/-

జూన్ - 2017 | క్రైస్తవ ఆధ్యాత్మిక మాస పత్రిక | సంవత్సరపు చందా రూ. 100/-


## ఆత్మీయ పర్వతం

**"నా దేవా, నా ప్రాణము నాలో కృంగియున్నది కావున యోర్దాను ప్రదేశము నుండియు హెర్మోను పర్వతము నుండియు మిసారు కొండ నుండియు నేను నిన్ను జ్ఞాపకము చేసికొనుచున్నాను** (కీర్తనలు 42 : 6)."

ఈ కీర్తన భాగాన్ని కోరాహు కుమారులు పాడారు. ఈ కోరాహు కుమారులు దేవుని మందిరములో పాటలు పాడుతూ, దేవున్ని మహిమపరచేవారు. పాతనిబంధన కాలములో పాటలు పాడేది ఒక గుంపు, వాయిద్యాలు వాయించేది ఒక గుంపు, పరిశుద్ధ స్థలములో వస్తువులను మోస్తూ ముందుకు సాగేవారు ఒక గుంపు, బలులు అర్పించేవారు ఒక గుంపు, ధూపం వేస్తూ ప్రత్యక్షపు గుడారములో నివసించేది ఒక గుంపు. ఇలా రకరకాలైన గుంపులు లేవి గోత్రములో నుండి ఏర్పాటు చేయబడ్డాయి. పాటలు పాడేవారు ఇక ఎప్పుడు పాటలు పాడుతూనే ఉండాలి. వాయిద్యాలు వాయించేవారు ఎప్పుడు వాయిస్తూనే ఉండాలి. పరిచర్య చేసేవారు ఎప్పుడు పరిచర్య చేస్తూనే ఉండాలి. ప్రార్థన చేసేవారు ఎప్పుడు ప్రార్థన చేస్తూనే ఉండాలి. మందసాన్ని మోసేవారు ఎప్పుడు మోస్తూనే ఉండాలి. కహాతీయులని, మెరారీయులని, గెర్షోనీయులని కొంతమంది లేవీయులు వారి వారి పనులకు ప్రత్యేకింపబడినారు. ఈ కోరాహు కుమారులు ఎప్పుడు కూడా దేవుని సన్నిధిలో దేవున్ని ఆరాధన చేసి దేవున్ని మహిమపరచడానికే దేవుడు వీరిని ఏర్పాటు చేసుకున్నాడు. కారణం ఏమిటంటే వీరు లేవి గోత్రానికి చెందిన వారు.

దావీదు మహారాజు ఉన్నాడు. దావీదు ఎన్నో కీర్తనలు వ్రాసాడు, పాడాడు కాని

లేవిగోత్రానికి చెందినవాడు కాదు. దావీదు యూదాగోత్రానికి చెందినవాడు. దావీదు దేవుని మందిరములో సేవచేసే గోత్రానికి చెందినవాడు కాదు. దావీదు ఇశ్రాయేలు దేశాన్ని పరిపాలించే రాజు. దేవుని మందిరములో పాటలు పాడడానికి ప్రత్యేక పరచబడిన వ్యాక్తి కాదు. ఈయన రాజ్య పరిపాలన చేయాలి, యుద్ధాలు చేయాలి, శత్రువులను ఓడించాలి రాజ్య అధికారిగా అన్ని చూసుకోవాలి. అంతేకాకుండా దావీదు మహారాజుకు పాటలు వ్రాసి, పాడగల వరం ఉంది. ఇలా ఒక ఉన్నతమైన వరాన్ని దేవుడు ఇచ్చాడు గనుక ఈ దావీదు మహరాజు దేవుడు తన జీవితములో చేసిన మేలులను జ్ఞాపకం చేసుకొని ప్రతిరోజు, ప్రతి గంట, ప్రతి సమయం, పడుకున్నా, లేచినా, ప్రయాణంచేసినా ఎక్కడికి వెళ్ళినా దేవుని పాటలు రచిస్తూ, దేవుని నామాన్ని మహిమపరిచేవాడు. అయినప్పటికి నిత్యము దేవుని మందిరములో ఆరాధించడానికి వీలులేదు. కారణం ఏమిటంటే లేవియుడు కాదు. పాతనిబంధన ప్రకారం లేవిగోత్రానికి చెందినవారు మాత్రమే మందిరములో పరిచర్య చేయాలి. దేవుని మందిరములో పాటపాడడానికి ఒక గోత్రపువారు ఉన్నారు. ఆ గోత్రములో కోరాహు కుమారులు వున్నారు. వారు దేవుని మందిరములో పాటలుపాడాలి. కోరాహు వంశస్తులే పాటలు పాడాలి. వేరే గోత్రంవారు పాడడానికి వీలు లేదు.

క్రొత్తనిబంధన కాలములో ఏ గ్రామస్తులైనా, ఏ కులస్తులైనా, ఏ జాతివారైనా, ఏ రంగు భేదం లేకుండా, అన్యులైనా, నామకార్డులైన, పెంతెకోస్తువారైనా ఎవరైనా ఫర్వాలేదు పాటలు పాడవచ్చు, యేసయ్యను స్తుతించవచ్చు, ఆరాధన చేయవచ్చు. దేవుని మందిరానికి అందరు రావచ్చు. ఈరోజు రకరకాలైన కులాలకు, జాతులకు, తెగలకు, రంగులకు చెందిన మనమందరము దేవుని మందిరములో పాటలు పాడుతున్నాము ఇది మన జీవిత భాగ్యము. పాతనిబంధన కాలములో అందరు మందిరము లోనికి రావడానికి, అందరు పాటలు పాడడానికి, అందరు పరిచర్య చేయడానికి వీలు లేదు. దానికి ఒక క్రమం ఉంది. దానికి ఏర్పాటు చేయబడిన నాయకులు ఉన్నారు. గోత్రకర్తలు ఉన్నారు. ఈ విధంగా పాతనిబంధన కాలములో ఆరాధన జరిగింది. ఈ కోరాహు కుమారులు రచించిన ఈ గీతములో ఏమని పాడుతున్నారంటే

**"నా దేవా, నా ప్రాణము నాలో కృంగియున్నది కావున యొర్దాను ప్రదేశము నుండియు హెర్మోను పర్వతము నుండియు మిసారు కొండ నుండియు నేను నిన్ను జ్ఞాపకము చేసికొనుచున్నాను (కీర్తనలు 42 : 6)."**

హెర్మోను పర్వతం ఇశ్రాయేలు దేశంలో ఉంది. ఈ పర్వతం ఇంచుమించు

9400 అడుగుల ఎత్తులో ఈ పర్వతం ఉంది. హెర్మోను పర్వతం చాలా ఎత్తైనది. ఇప్పుడు కోరాహు కుమారులు ఏమని పాడుతున్నారంటే ఈ ఎత్తైన పర్వతం మీద నుండి సర్వశక్తిగల దేవున్ని జ్ఞాపకం చేసుకుంటున్నాము అని వీరు పాడుతున్నారు. ఒక్క విషయం గమనిస్తే కొండ క్రిందనుండి జ్ఞాపకం చేసుకోరాదా? కొండమీదనే ఉండి జ్ఞాపకం చేసుకోవాలా? ఆ కొండమీదనే ఎందుకు జ్ఞాపకం చేసుకోవాలి? చాలా ప్రత్యేకముగా మాట్లాడుతున్నారు. ఈ భూమిమీద జ్ఞాపకం చేసుకుంటే దేవుడు జ్ఞాపకం రాలేడా? మనం బాగా ఆలోచించినప్పుడు పరిశుద్ధాత్మ దేవుడు ఒక గూఢమైన సత్యాన్ని ఇక్కడ తెలియజేస్తున్నాడు.

ప్రియమైన దైవజనాంగమా! ఈ సంగతిని మనం కొద్దిగా గ్రహించాలి. క్రిందవుండి మనం జ్ఞాపకం చేసుకోలేమా? పైకి ఖచ్చితముగా ఎక్కాలా? చూడండి ఆ ఎత్తైన పర్వతం మీదికి ఎక్కి ప్రభువా నేను నిన్ను జ్ఞాపకం చేసుకుంటున్నాను.

ఈ హెర్మోను అనే పదానికి అర్థం ఏమిటంటే పరిశుద్ధమైనది, లేదా తెల్లనిది అని అర్థం. ఎందుకు ఈ పేరు వచ్చిందంటే ఈ హెర్మోను పర్వతం మీద 24 గంటలు మంచుపడుతూనే వుంటుంది. తెల్లని మంచు హెర్మోను పర్వతంపై పడి ఆ పర్వతమంతా దూరంనుండి చూసినప్పుడు తెల్లగా కనిపిస్తుంది. ఇంకో మాటలో చెప్పాలంటే ఈ పర్వతం పరిశుద్ద పర్వతం. ఇప్పుడు పరిశుద్ధమైన హెర్మోను పర్వతం మీదకు ఎక్కి అక్కడినుండి ప్రభువును జ్ఞాపకం చేసుకుంటున్నారు. ఈ కోరాహు కుమారులు పర్వతం క్రింద ఉండి జ్ఞాపకం చేసుకోరు కాని, పర్వతం ఎక్కి అక్కడ నుండి ప్రభువును జ్ఞాపకం చేసుకుంటారు.

అసలు ఈ పై అనుభవం ఏమటి? క్రింది అనుభవం ఏమిటి? వేటికి సాదృష్యముగా ఉంది? అని ఒక్కసారి గమనిస్తే పర్వతం క్రింది అనుభవము భూసంభంధమైన జీవితాన్ని చూపిస్తుంది. పర్వతం యొక్క ఎత్తు మీదికి ఎక్కి అక్కడినుండి ప్రభువును జ్ఞాపకం చేసుకోవడం, ఎత్తు అనుభవము ఆత్మీయకముగా ఎదిగిన జీవితాన్ని చూపిస్తుంది. కోరాహు కుమారులు భూసంబంధంగా వారి జీవితాలను విడిచిపెట్టి ఆత్మీయకముగా ఎదిగి ఆ ఎత్తైన హెర్మోను పర్వతం మీదికి ఎక్కి అక్కడినుండి ప్రభువును జ్ఞాపకం చేసుకుంటారు. దేవుని ప్రజలమైన మనం భూమిమీద ఉండి భూసంబంధముగా బ్రతుకుతూ, శరీరానుసారులుగా జీవిస్తూ ప్రభువును జ్ఞాపకం చేసుకుంటే శరీరానుసారముగా వుండి ప్రార్థన చేసుకుంటే అది ప్రభుసన్నిధికి చేరదు. మనం పర్వతం ఎక్కాలి. యేసుప్రభువు ఈలోకములో జీవించినప్పుడు ఆయన పర్వతము ఎక్కాడు. పర్వతమెక్కి ఆ పర్వతం మీదనే

రూపాంతరం పొందాడు. ఆయన రూపాంతరం చెందినది పర్వతం క్రింద కాదు పర్వతం మీద.

ఈరోజు మీరు భూసంబంధమైన జీవితం జీవిస్తున్నారా? అయితే భూసంబంధమైన జీవితానికి స్వస్తి చెప్పి మీరు ఆత్మీయంగా ఎదగాలి. ఎంతవరకు ఎదగాలంటే? హెర్మోను శిఖరం ఎక్కగలిగేంత ఆత్మీయంగా ఒక వున్నతమైన స్థానములోనికి ఎదిగి ఆ స్థానములో వుండి ప్రభువును జ్ఞాపకం చేసుకోవాలి. రక్షింపబడిన నీవు ఇంకా పాపంలో, శాపంలో వుండి, రోగములో, ఈ లోకసంబంధమైన పాపపు బురదలో జీవితాన్ని కొనసాగిస్తూ నీవు ప్రభువును జ్ఞాపకం తెచ్చుకుంటే ప్రభువు ఏమాత్రం నిన్ను ఆశీర్వదించడు. నిజానికి పాపపు బురదలో ఉన్నవారికి ప్రభువు అసలే జ్ఞాపకం రాడు. పాపపు లోకములో జీవిస్తున్నవారు, పాపపు ఆశలతో కోరికలతో నింపబడిన వారికి ప్రభువు జ్ఞాపకం రాడు. ప్రభువు ఎవరికి గుర్తుకు వస్తాడంటే ఆత్మీయకంగా ఎదిగిన వారికి జ్ఞాపకం వస్తాడు. ఆత్మీయకంగా ఎవరైతే ఎదుగుతారో వారికి ప్రభువు ప్రతిరోజు, ప్రతి నిమిషం, ప్రతి గడియ వారు ప్రభును గుర్తు చేసుకుంటారు. విత్తనం వేసినా, డ్యూటిచేసినా, మోటరు ఎక్కినా, ప్రయాణమైన, కరువైనా, ఖడ్గమైనా అది ఏ పరిస్థితి అయినా ఆత్మీయకంగా ఎదిగినవారు దేవున్ని జ్ఞాపకం చేసుకుంటారు. ఆయనను మరచి ఆయనను విడిచి ఒక క్షణమైనా బ్రతకలేరు.

ఆత్మీయకంగా ఎదగనివారు ఈలోక సంబంధంగా పాపములో జీవిస్తున్నవారు వారికి ప్రభువు గుర్తుకు రాడు. అసలు ప్రార్థన జ్ఞాపకం రాదు. మందిరం జ్ఞాపకం రాదు, బైబిల్ చదవడం జ్ఞాపకం వుండదు. ఎందుకంటే వారు భూసంబంధమైన జీవితాన్ని జీవిస్తున్నారు. ఇప్పుడు మనం ఏం చేయాలంటే ఈ భూసంబంధమైన జీవితం ముగించుకొని అంటే ఆశలు కోరికలను, ఇచ్ఛలను చంపుకొని మనం హెర్మోను పర్వతం ఎక్కాలి. ఆత్మీయకంగా ఎదగాలి. విశ్వాసములో, ప్రార్థనలో, పరిశుద్ధతలో, ప్రతిష్టలో, పరిశుద్ధాత్మను పొందుకొని అన్యభాషలు మాట్లాడుతూ కృపావరాలలో ఎదగాలి. ఉపవాస ప్రార్థనలు చేయడంలో ఎదగాలి. దేవుని వాక్యాన్ని ధ్యానించి పరిపూర్ణముగా నీ జీవితంలో వాక్యం నెరవేర్చబడునట్లుగా ఎదగాలి. నీవు ఆత్మీయంగా ఎదగకపోతే నీవు ఆ పర్వతం ఎక్కలేవు. అక్కడ నిలబడలేవు. గనుక నీవు ఆత్మీయకంగా ఎదిగి ఆ ఉన్నతమైన పర్వతం మీద నిలబడి, అక్కడ మోకరించి ప్రార్థన చేసుకోవాలి.

ఈరోజు మీకు ప్రభువు జ్ఞాపకం వచ్చాడా? ఈరోజు ప్రార్థన చేసుకున్నారా? మీరు భూసంబంధమైన ఐహిక విచారములు, కోరికలు, ఆశలు, శరీరేచ్ఛలు బంధాల

మధ్యలో నివసిస్తున్నప్పుడు ఈ భూసంబంధమైనవి నిన్ను అణచివేస్తాయి గనుక నీవు ప్రార్థన చేసుకోలేవు. ఎప్పుడూనీకు భూసంబంధమైనవే జ్ఞాపకం వచ్చి ప్రతిరోజు భూసంబంధమైన పనులు ఆశలు కోరికలు కలిగి సమయమంతా భూసంబంధమైన వాటికొరకే గడుపుతావు కాని ప్రార్థిచడానికి, బైబిలు చదవడానికి ప్రభును జ్ఞాపకం చేసుకొనేంత సమయం ఇక నీకు ఉండదు. భూసంబంధమైన వ్యక్తిగానే బ్రతుకుతూ వుంటావు.

కొందరు అంటారు ప్రార్థన చేయడం మరచి పోయామండి, ఈరోజు ఆదివారం ఆరాధన అని మరచి పోయామండి, అయ్యో, బయటకు వెళ్లే ముందు ప్రార్థన చేయడం మరచిపోయామండి అని అంటారు. వీరికి భూసంబంధమైనవే జ్ఞాపకం వుంటాయి. ఎందుకు మరచిపోతావు? ప్రభువు నీకు ఎందుకు జ్ఞాపకం లేడు. నీ జీవితమంతా భూసంబంధముగా ఉంది గనుక ప్రభువు నీకు గుర్తుకు రావడం లేదు. ప్రభువు నీకు గుర్తుకు రావాలంటే నీవు ఆత్మీయ పర్వతం ఎక్కాలి. క్రిందనుండి పైకి ఎక్కాలి. నీవు ఆత్మీయకంగా ఎదగాలి. ఎప్పుడు ఎదుగుతావు? ఎన్ని సంవత్సరముల తర్వాత ఎదుగుతావు? నీవు ఆత్మీయకంగా వర్థిల్లవలసిన, ఫలించవలసిన, మొవ్వవేయవలసిన దినాలు ఈ దినాలు. ఈ దినాలలో నీవు ఆత్మీయకంగా ఎదగకపోతే నీవు పర్వతం ఎక్కలేవు. పర్వతం ఎక్కకపోతే నీవు ప్రభువును జ్ఞాపకం చేసుకోలేవు. నీవు ప్రభువును జ్ఞాపకం చేసుకోకపోతే ప్రభువు నిన్ను నీ కుటుంబాన్ని, నీ పిల్లలను, నా వ్యాపారాన్ని జ్ఞాకం చేసుకోడు. ఆయన జ్ఞాపకాలలో నీవు లేకపోతే పొరపాటున వర్థిల్లవు. ఒకక్షణం ప్రభువు నిన్ను జ్ఞాపకం చేసుకోకపోతే నీ బ్రతుకు ఏమవుతుందో ఒక్కసారి ఆలోచించు! ఆయన నిన్ను జ్ఞాపకం చేసుకోవాలంటే నీవు కూడా నిత్యం ఆయనను జ్ఞాపకం తెచ్చుకోవాలి. ఆయన జ్ఞాపకాలలో నీవు నిలిచిపోవాలి. అంటే ఈ పర్వతపు అనుభవం నీకు కావాలి.

ఆ పర్వతపు అనుభవాలు ప్రార్థన అనే పర్వతం, విశ్వాసం అనే పర్వతం, పరిశుద్ధత అనే పర్వతం, ప్రతిష్ఠిత అనే పర్వతం, పరిశుద్ధాత్మ వరములు అనే పర్వతం. ఈ పర్వతముపై నీవు ఎక్కినప్పుడు అక్కడినుండి ప్రభువును జ్ఞాపకం చేసుకోగానే ప్రభువు నిన్ను జ్ఞాపకం చేసుకొని నిన్ను నీ కుటుంబాన్ని ప్రతిరోజు కంటికి రెప్పలా కాపాడుతూ వుంటాడు. కొంతమందికి వ్యాధులు వచ్చినప్పుడే జ్ఞాపకం వస్తాడు. మళ్లి ఎప్పుడు జ్ఞాపకం రాడు. కొంతమందికి భయంకరమైన శోధనలు, సమస్యలు, పోరాటాలు ఎదురైనప్పుడే ప్రభువు జ్ఞాపకం వస్తాడు. మిగతా సమయంలో అసలు

ప్రభువు జ్ఞాపకమే రాడు.

ప్రియమైన దైవజనాంగమా! ఒక్కసారి మిమ్మల్ని మీరు పరీక్షించుకోనండి మీరు ప్రభువు జ్ఞాపకాలలో ఉన్నారా? ప్రభుని ప్రతి గంట, ప్రతి నిమిషం ప్రతిక్షణం జ్ఞాపకం చేసుకుంటున్నారా? ఒకవేళ జ్ఞాపకం తెచ్చుకోకపోతే ఈరోజు నుండైనా ప్రభునిమీరు జ్ఞాపకం చేసుకొని, ఆయన చిత్తానుసారంగా, వాక్యానుసారంగా నడవడం నేర్చుకుంటే ప్రభువు మీ అవసరతలు తీర్చి, ఘనపరచి హెచ్చిస్తాడు. అసలు ప్రభువును మరచిన క్షణమంటూ ఏది నీ జీవితములో ఉండకూడదు. ఆయన మనల్ని జ్ఞాపకం తెచ్చుకోవాలంటే హెర్మోను కొండమీద మనము ఉండాలి. ఈ హెర్మోను పర్వతం ఆత్మీయకంగా ఉన్నతముగా ఎదిగిన అనుభవాన్ని చూయిస్తుంది. గనుక దేవుని బిడ్డలమైన మనము ఆత్మీయకంగా ఎదగాలి. ఆయన నిన్ను జ్ఞాపకం తెచ్చుకొనునట్లుగా ఆత్మీయకంగా ఎదిగి పర్వత శిఖరంమీద ఉండి ప్రభువు ఇచ్చే ఆశీర్వాదాలన్ని స్వంతం చేసుకోవాలి.

**"ఆయన దాసుడైన అబ్రహాము వంశస్థులారా ఆయన యేర్పరచుకొనిన యాకోబు సంతతి వారలారా ఆయన చేసిన ఆశ్చర్యకార్యములను జ్ఞాపకము చేసికొనుడి" (కీర్తన 105:5).**

ఆత్మీయకంగా ఎదిగినవారు దేవుడు చేసిన ఆశ్చర్యకార్యములను ఎన్నడు మరువరు. ఆత్మీయకంగా ఎదగనివారు దేవుడు చేసిన ఆశ్చర్యకార్యములను మరచిపోతారు. ఎన్నో గొప్ప మేలులు ప్రభువు నీ జీవితములో చేసాడు కదా! నీకు ఆ మేలులు జ్ఞాపకం వస్తున్నాయా? ఒకప్పుడు నీ స్థితి ఏమిటి? దేవుడు నీ జీవితములో ఆశ్చర్యకార్యాలను చేసి నిన్ను రక్షించాడు. నీ వ్యాధిబాధలను ఆశ్చర్యకరంగా పారద్రోలాడు. ఆశ్చర్యకరుడైన దేవుడు నిన్ను సజీవుల లెక్కలో ఉంచాడు. ఒకప్పుడు అందరిచేత వెలివేయబడి ఆధరణలేక ఎటు దిక్కుతోచని స్థితిలో, ఒంటరిగా కృంగిపోయి, కుమిలిపోయి ఇక చావే శరణం అనుకున్న సమయములో పాపపు ఊబిలోనుండి పైకిలేపి, శాపపు కాడి క్రింద నుండి నిన్ను విడిపించి తన స్వరక్తాన్ని ధారపోసి, తన కుమారునిగా, కుమార్తెగా స్వీకరించి ఈరోజు ఎవ్వరు ఇవ్వలేని ఆనందం ఏది ఇవ్వలేని ఆశీర్వాదాన్ని అనుభవిస్తున్న నీవు ప్రతిక్షణం ఆ ప్రభువును జ్ఞాపకం చేసుకోకుండా ప్రతిరోజు ప్రార్థన చేసుకోకుండా ఎలా ఉండగలిగావు? కృతజ్ఞతలేని హృదయంగా నీ హృదయాన్ని మార్చుకోకు. ఆయన కార్యాలను మరిచావంటే ఇకఎన్నడు ఆయన నీకు జ్ఞాపకం రాడు. ఎప్పుడు పని పని అంటూ ఆ పని, ఈ పని అని ప్రభువును మరచిపోతే నీ జీవితం పతనమైపోతుంది. ప్రభువు జ్ఞాపకం రాకపోవడానికి, ప్రార్థన చేయకపోవడానికి కారణం ఆయన చేసిన మేలులను

నీవు మరిచావు. అందుకే ప్రార్థించలేకపోతున్నావు. కృతజ్ఞతలేని హృదయం అంధకారం. **"వారు దేవుని నెరిగియు ఆయనను దేవునిగా మహిమపరచలేదు, కృతజ్ఞతాస్తుతులు చెల్లింపనులేదు గాని తమ వాదములయందు వ్యర్థులైరి. వారి అవివేక హృదయము అంధకారమాయెను (రోమా1 :21)"**

మేలులు మరచిన హృదయం చీకటి అయితే ఆ చీకటిలో సాతాను నివసిస్తాడు. ఇక నీకు ప్రార్థన రాదు, ప్రభువు జ్ఞాపకంరాడు. కావున ఎన్నడూ దేవుడు చేసిన ఆశ్చర్యకార్యాలను మరచిపోకుండా జీవితకాలమంతా ప్రభుని మహిమపరచు.

**"హోరేబు కొండమీద ఇశ్రాయేలీయులందరి కొరకై నేను నా సేవకుడైన మోషేకు ఆజ్ఞాపించిన ధర్మశాస్త్రమును దాని కట్టడలను విధులను జ్ఞాపకము చేసికొనుడి." (మలాకి 4:4).**

మోషేకు ధర్మశాస్త్రాన్ని ఇచ్చింది పర్వతము మీదా? లేదా పర్వతము యొక్క క్రింది భాగమా? పర్వతము మీది అనుభవము ఆత్మీయకంగా ఎదిగినవారికి ఆయన కట్టడలను, ధర్మవిధులను ఇస్తాడు. ఆత్మీయకంగా ఎదిగినవారికి దేవుని కట్టడలు ధర్మవిధులు దొరుకుతాయి. ఆత్మీయకంగా ఎదిగినవారు దేవుని కట్టడలు, ధర్మవిదుల చేత ఆశీర్వదింపబడతారు. ఒక పరిశుద్ధమైన భక్తి జీవితాన్ని వారు చేయగలుగుతారు. దేవుని వాగ్ధానాలన్ని వారు స్వంతం చేసుకోగలుగుతారు. ఈరోజు దేవుని కట్టడలు, ధర్మవిధులు నీకు దొరకకపోతే నీవు నీ ఇష్టానుసారంగా జీవిస్తావు. ఆత్మీయంగా ఎదగకపోతే ఏ వాగ్ధానం నీ జీవితములో నెరవేరదు. దేవుని కట్టడలు, ధర్మవిధులు నీకు దొరికియుంటే నీవు క్రమమైన పద్దతిలో జీవిస్తావు. అవి నీకు దొరకాలంటే నీవు పర్వతం ఎక్కాలి. ఇలా ఆత్మీయకంగా ఎదిగినవారి జీవితాల్లోనే ఆకాశాన్ని తెరచి సమృద్ధియైన దీవెనలు దేవుడు కురిపిస్తాడు.

యేసయ్యకూడా కొండయెక్కి ఏకాంతముగా ప్రార్ధనలో గడిపాడు. తండ్రి చిత్తము సపూర్ణముగా ఈ భూమిపై నెరవేర్చగలిగాడు. ఈనాడు మనపట్ల ప్రభుచిత్తం సంపూర్ణముగా నెరవేర్చబడాలంటే ప్రభు చిత్తం చేయాలనే ఆశ నీకు వుంటే ఆత్మీయకంగా ఎదగాలి. అప్పుడు ఆ ఆత్మీయకొండపైనుండి ప్రార్థిస్తే ప్రభువుచిత్తం నీపట్ల నెరవేరుతుంది.

**"సీయోను కొండలమీదికి దిగివచ్చు హెర్మోను మంచువలె నుండును. ఆశీర్వాదమును శాశ్వత జీవమును అచ్చట నుండవలెనని యెహోవా సెలవిచ్చియున్నాడు (కీర్తనలు 133:3)."**

సీయోనుకొండ ప్రతిష్టించుకున్న జీవితానికి సూచన. ఎవరైతే ఆత్మీయంగా ఎదుగుతారో ఎవరైతే తమ జీవితాలను ప్రతిష్టించుకుంటారో వారికి దేవుడు గొప్ప

ఆశీర్వాదము ఇస్తాడు. సీయోను పర్వతంమీద మంచుపడ్తుంది. పర్వతం ఎక్కిన వారికి ఆత్మీయంగా ఎదిగిన వారిమీద దేవుని ఆశీర్వాదం అనే మంచు పడ్తుంది. మంచులో మన్నా దాగియుంది. మంచులో కరిగిపోయేం అనుభవాలు దాగియున్నాయి. మంచులో చల్లదనం దాగియుంది. ఎవరైతే వారి జీవితాలను ప్రతిష్టించుకుంటారో వారిమీద హెర్మోను మంచు పడుతుంది. వారు దేవుని మన్నాచేత పోషింపబడ్తారు. రహస్యంగా మన్నాలో దాగివున్న ఆశీర్వాదాలు నీ కుటుంబములో కుమ్మరింపబడ్తాయి. మన్నాను భుజించిన ఇశ్రాయేలు ప్రజలకు వారి ప్రయాణములో వారికి అలసటలేదు, వారి కాలు వాయలేదు, వస్త్రములు చినగలేవు. మన్నా వారికి ఆరోగ్యమిచ్చింది, బలము నిచ్చింది.

ఎప్పుడైతే నీ జీవితాన్ని ప్రతిష్టించుకుంటావో ఆకాశంనుండి నీ తలమీదికి మన్నా దిగివస్తుంది. మన్నాను చూసి ఇశ్రాయేలు ప్రజలు ఇదేమి అని అన్నారు. ప్రజలందరు నిన్ను చూసి ఆశ్చర్యపడునంతగా నీ జీవితాన్ని దేవుడు మన్నావలె మారుస్తాడు. ప్రభువు ఆశీర్వదింపకముందు సైకిల్ మీద తిరిగావు. ఆశీర్వదించిన తర్వాత నీవు కారులో తిరిగితే ప్రజలు చూసి ఇదేమి అని అంటారు. పూరిగుడిసెలో ఉన్న నీవు దేవుని ఆశీర్వాదముతో మంచి అందమైన గృహాన్ని కట్టినప్పుడు ప్రజలందరు ఇదేమి అని అంటారు. ఏవేవో లోకపు చెడు అలవాట్లకు బానిసైన నీవు నీ జీవితం మారి నూతన పరచబడినప్పుడు నీ సాక్ష్యాన్ని ప్రజలు విని ఇదేమి అని ఆశ్చర్యపోతారు. హెర్మోను మంచు ఎప్పుడైతే నీ మీద కురుస్తుందో అప్పుడు శాశ్వతజీవం ఆశీర్వాదం నీ ఇంటిలో ఉంటుంది. మొదట నీవు ఆత్మీయకంగా ఎదగాలి, హెర్మోను పర్వతం దగ్గరకు రావాలి. అక్కడ నుండి దేవున్ని జ్ఞాపకం చేసుకోవాలి.

నీ ప్రార్థన జీవితం నీ పరిశుద్ధత ఆరిపోకుండా వుండాలంటే నీవు భూసంబంధమైన జీవితం విడిచి ఆత్మీయకొండపైకి ఎక్కాలి. నీ జీవితములో దేవుడు చేసిన మేలులు నీవు మరువకుండా ప్రతిరోజు జ్ఞాపకం చేసుకుంటే నీవు ఆత్మీయకొండ ఎక్కగలుగుతావు. దావీదువలె **''నా ప్రాణమా యెహోవాను సన్నుతించుము, నా అంతరంగమునసున్న సమస్తమా ఆయన పరిశుద్ధ నామమును సన్నుతించుము, ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము (కీర్తన 103:1)"** అని ప్రతిరోజు ఆయన చేసిన మేలులు జ్ఞాపకం చేసుకోవాలి. ఈ ఆత్మీయకొండ ఎక్కినప్పుడే మన్నా అనే మంచు నీకు దొరుకుతుంది. మన్నాలో దాగివున్న ఆశీర్వాదం, శాశ్వత జీవం నీవు, నీ కుటుంబం అనుభవిస్తారు. దేవుడు మిమ్ములను దీవించునుగాక!

# నిస్సీ

# బైబిల్ సెమినార్

2వ బ్యాచ్

## 2017 జూలై 1వ తేదీ నుండి
## 31 వ తేది వరకు

## స్థలము : నిస్సీ ప్రార్థనా మందిరము

# నిర్మల్

బోధించువారు:

# పరిశుద్ధాత్మ దేవుడు

సేవా దర్శనం కలిగి యున్నారా? ఆత్మలపట్ల భారం కలిగియున్నారా? దేవుని పిలుపు కలిగి దేవుని సేవ ఎలా చేయాలో తెలియక బాధపడుచున్నారా? అపోస్తలుల సేవా విధానాలు సంఘాన్ని కట్టే విధానం తెలియక దర్శనం పిలుపు కలిగి కూడా అభివృద్ధి చెందలేక పోతున్నారా ? అయితే రండి! ఈ **నిస్సీ బైబిల్ సెమినార్‌లో** పాల్గొనండి!! అన్ని విషయాలు ఆయా తరగతులలో బోధించబడతాయి. అనుభవజ్ఞులైన దైవజనులు అపోస్తలుల చేత తరగతులు నిర్వహింపబడును. తప్పక పాల్గొనండి!!

దేవుని గుండె చప్పుడు వినే సేవకుడు ఈ తరానికి కావాలి, బద్దలైన బండ సంధులలో నిలబడి దేశంకోసం ప్రలాపించేవారు కావాలి, ప్రజలను ఓపికతో కానానుకు చేర్చగలిగిన మోషేలాంటి సేవకులు కావాలి, ఆకాశము నుండి అగ్నిని దించిన ఏలియా ఆత్మ గలవారు కావాలి, సమస్తమును పెంటగా ఎంచుకొనిన పౌలు లాంటి అపోస్తలులు కావాలి, చచ్చిన వారికిని బ్రతికినవారికిని మధ్యలో నిలబడి ధూపం వేసే అహరోనులాంటివారు కావాలి. అందుకు నీవు సిద్ధమా?

రిజిస్ట్రేషన్ ఫీజు రూ 500/- మాత్రమే

వివరములకు మరియు అప్లికేషన్ ఫారములకు సంప్రదించవలసిన
మా చిరునామా


## నిస్సీ మినిస్ట్రీస్

శాస్త్రీ నగర్, నిర్మల్ జిల్లా
www.nissiministries.co.in
cell:9390011485, 7702348500

ఈ బైబిల్ సెమినార్‌లో పాల్గొనదలచినవారు

# దయచేసి గమనించండి!

1. దేశవిదేశాలలో వాడబడుతున్న గొప్ప దైవజనుల ద్వారా ఈ తరగతులు నిర్వహించబడును.
2. సదస్సులో పాల్గొనేవారు మొదటిరోజు ఉదయం 9గం॥ల లోపు ఈ సదస్సులో చేరవలయును.
3. ఈ సదస్సులో పాల్గొనే ప్రతి ఒక్కరు అన్ని తరగతులకు హాజరు కావలయును. అన్ని సెక్షన్స్‌కు హాజరైనవారికి మాత్రమే సర్టిఫికేట్స్ ఇవ్వబడును
4. సదస్సు చివరిలో పరీక్ష నిర్వహించబడును. గెలుపొందిన వారికి మొదటి, రెండవ బహుమతులు ఇవ్వబడును.
5. సంఘకాపరులైతే శనివారము వెళ్ళి ఆదివారము ఆరాధన అనంతరం తిరిగి హాజరు కావలెను.
6. బైబిల్, నోట్‌బుక్, పెన్ను, బెడ్‌షీట్, దుస్తులు కావలసిన వస్తువులను తీసుకొనిరావలయును
7. సామాన్య ఉచితవసతి కల్పించబడును
8. టిఫిన్, మధ్యాహ్నభోజనం మరియు రాత్రి భోజనం సదుపాయాలు కలవు
9. దయచేసి పిల్లలను ఈ సదస్సులోనికి తీసికొని రావలదు.
10. రిజిస్ట్రేషన్ ఫీజు రూ॥ 500/- అప్లికేషన్ ఫారమ్‌తో పాటు చెల్లించవలెను.
11. అప్లికేషన్స్ స్వకరించడానికి చివరితేదీ జూన్ 20.
12. పూర్తి చేసిన అప్లికేషన్ ఫారమ్‌ను ఈ క్రింది అడ్రస్సుకు పంపించవలెను.
    నిస్సీ మినిస్ట్రీస్, H No:1-3-132/a6 శాస్త్రీనగర్, జిల్లా: నిర్మల్-504106
13. వివరములకు సంప్రదించవలసిన మా ఫోన్ నంబర్స్ :
    08734-240147, 9390011485, 7075179714

# నిస్సీ

## పాటల సి.డి.లు

1. నా దాగుచోటు నీవే
2. మహోఘనుడా
3. ఇంపైన సువాసన
4. కృతజ్ఞతార్పణలు
5. నా గమ్యము నూతన యెరుషలేము
6. ఇశ్రాయేలు దేవా
7. స్తోత్రార్పణ NEW

## విసిడిలు మరియు డివిడిలు

1. నేను మీకు క్షేమము కలుగజేసెదను
2. మలిన వస్త్రాలు
3. నాకు దీవెన దయచేయుము
4. నీ సూర్యుడికను అస్తమింపడు
5. ధైర్యము తెచ్చుకొనుము
6. నిరీక్షణ
7. నిన్ను నడిపించును
8. సౌందర్యము
9. ఐక్యత
10. ఆలోచన
11. సిలువను మోయుట
12. జయించిన వారికి ఆశీర్వాదము
13. దేవుని ఆత్మను నెమ్మది పరచుట
14. పైకి లేవ్వు వాడు
15. షిత్తీము లోయ 1
16. షిత్తీము లోయ 2
17. యాకోబులో వంకరతనము లేదు
18. యాకోబు
19. బలవంతులుగా మార్చే దేవుడు
20. మీరు దేవుని వ్యవసాయమునైయున్నారు

## మా పుస్తక ప్రచురణలు

1. క్రైస్తవ కుటుంబం
2. నిస్సీ వర్తమానాలు
3. బ్రతుకు బ్రతుకుగా మారుట

## ప్రసంగముల ఆడియో సి.డి.లు

1. పాపములో మరణించుట
2. పరిశుద్ధత గుర్చి దర్శనము
3. రమ్యమైన గుడారము
4. దహించు అగ్ని
5. ఆమె దీపము ఆరిపోదు
6. బలవంతుని చేతిలో
7. నా క్షేమానికి ఆధారం
8. నీవేమి ధరించితివి
9. పక్షి రాజు
10. అగ్ని జ్వాలలు
11. దీన మనస్సు తో చేసిన ప్రార్థన
12. దైవ నడిపింపు
13. అంజూరపు చెట్టు
14. పరలోకపు అగ్ని , పాతాళపు అగ్ని
15. కలత చెందనివాడు
16. ఉధ్యానవనము
17. సిద్ధపాటు
18. క్షయభీజము అక్షయ భీజము
19. ఎండిన ఎడారిలో లేతమొక్క
20. గోపురము
21. జయము మనదే
22. లెబనోను సౌంధర్యం
23. దైవజనుని మాట వినుట

పాటల సి.డి ఒక్కటి 50రూ॥. ప్రసంగములు ఒక్కటి 30రూ॥ విసిడి, డివిడి ఒక్కటి 50రూ॥లు కావలసినవారు పోస్టు ద్వారా మనియార్డరు పంపి వీటిని పొందగలరు. పోస్టల్‌చార్జీలు అదనం.
మా అడ్రస్ ...

**Nissi Ministries, H.No. 1-3-132/A6**
**ShastriNagar, Nirmal-dist. 504106**
**Phone:08734-240147, 9390011485**

Regd. of Newspaper of India
TELTEL/2015/60909

Regd. No. ADB/012/2012-14
License to post on concessional rates

Printed matter

To,

# నిస్సీ మినిస్ట్రీస్

శాస్త్రీనగర్, నిర్మల్ 504106

ఫోన్ : 08734-240147, 9390011485

Website: www.nissiministries.co.in

Email ID: nissi.jayadwajamu@gmail.com

**Published By: M. Priyadarshini W/o M. jayaraj, H.No. 1-3-132/A6 Shastrinagar, Nirmal Dist. Pin: 504 106**

**Edited Printed & Owned by: Pastor. M. Jayaraj, H.No. 1-3-132/A6 Shastrinagar, Nirmal Dist. Pin: 504 106**